జగనన్నకు అండగా నిలబడండి

- జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి
- సంతనూతలపాడు నియోజకవర్గంలో రెండో ఏడాదిలోకి అడుగుపెట్టిన గడపగడప కార్యక్రమం
- చంద్రపాడులో సచివాలయ సముదాయం ప్రారంభం



మహిళకు పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్, శివప్రసాదరెడ్డి

చీమకుర్తి:

సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారంతో రెండో ఏడాదిలోకి అడుగు పెట్టింది. చీమకుర్తి మున్సిపాలిటీలోని 3వ వార్డులో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డితో కలిసి ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు కేక్ కట్ చేశారు. ఏడాది పాటు దిగ్విజయంగా గడపగడపకు పూర్తి చేసుకుని రెండో ఏడాదిలో అడుగు పెట్టిన సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డితో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల ముఖ్య నాయకులు ఎమ్మెల్యే టీజేఆర్‌కు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అనంతరం 3వ వార్డులో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల బుక్‌లెట్లు అందించారు. బూచేపల్లి వెంకాయమ్మ, టీజేఆర్ సుధాకర్‌బాబు,



గడపగడపకు రెండో ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా కేక్ కట్ చేస్తూ...

బూచేపల్లి శివప్రసాదరెడ్డి సైతం వైఎస్సార్ సీపీ జెండాలు చేతబట్టి పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు నిరంతరం పేదలకు అందాలంటే మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమని ప్రజలకు తెలియజేశారు. పథకాలు పొందిన లబ్ధిదారులంతా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. తొలుత మూడో వార్డు నాయకులు హారతులు పడుతూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చంద్రపాడు గ్రామంలో నిర్మించిన సచివాలయ సముదాయ భవనాలను జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, 3వ వార్డు కౌన్సిలర్ బీమన వెంకట్రావు, వైఎస్సార్ సీపీ చీమకుర్తి పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, రూరల్ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గోగినేని వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, నారా విజయలక్ష్మి, స్థానిక కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తుల స్వీకరణ

చీమకుర్తి: ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య పథకం ద్వారా 1వ తరగతిలో చేరేందుకు అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈవో డీ సనత్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు పేద పిల్లలకు కేటాయించాల్సి ఉందన్నారు. తద్వారా మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో చేరాలనుకున్న విద్యార్థులు ఈ నెల 15వ తేదీలోపు తనకు దరఖాస్తులు అందించాలని సూచించారు. అర్హతలను బట్టి లాటరీ విధానంలో ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను కేటాయిస్తారని ఎంఈవో తెలిపారు.

సీబీఎస్‌ఈ పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల విజయం

ఒంగోలు టౌన్: సీబీఎస్‌ఈ నిర్వహించిన పదో తరగతి ఫలితాల్లో స్థానిక సాయిబాబా సెంట్రల్ స్కూల్ విద్యార్థులు విజయం సాధించినట్లు పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సాయినాథుని శృతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు నూటికి నూరు శాతం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. మొత్తం 82 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వారిలో ఐదుగురు 10కి 10 సీజీపీఏ సాధించారని, 19 శాతం విద్యార్థులు 90 శాతానికిపైగా మార్కులతో అగ్రశ్రేణిలో నిలిచారని వివరించారు. 74 శాతం మంది విద్యార్థులు డిస్టింక్షన్‌లో పాసయ్యారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ జి.వి.భాస్కర్, ప్రిన్సిపాల్ ఎం.మహేష్ అభినందించారు.

కర్ణాటకలో గెలుపుతో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఒంగోలు టౌన్: కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ఆ పార్టీ స్థానిక నాయకులు కేక్ కట్ చేసి శనివారం సంబరాలు జరుపుకున్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో డీసీసీ ప్రెసిడెంట్ ఈదా సుధాకరరెడ్డి మాట్లాడుతూ దేశంలో మార్పు మొదలైందని అన్నారు. కర్ణాటక ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో దేశానికే స్ఫూర్తినిచ్చే విధంగా తీర్పు చెప్పారన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లోనూ దేశవ్యాప్తంగా బీజేపీకి గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కో చైర్మన్ ఉద్దండి మల్లికార్జున, పీసీసీ సభ్యుడు షేక్ రసూల్, అధికార ప్రతినిధి సతీష్, డీసీసీ ప్రధాన కార్యదర్శులు ఆదినారాయణరెడ్డి, సుదర్శిని రవి, యూత్ కాంగ్రెస్ నాయకుడు దాసరి రవి, తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ కాంప్లెక్స్‌లో ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరంలో సేవలందిస్తున్న డాక్టర్లు

ఒంగోలు అర్బన్: స్థానిక బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ కమిటీ, నల్లూరి నర్సింగ్ హోమ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కాంప్లెక్స్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కాంప్లెక్స్ కమిటీ అధ్యక్షుడు కోడూరు సత్యనారాయణ, నర్సింగ్ హోమ్ ఎండీ, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నల్లూరి నితిన్ మాట్లాడుతూ కాంప్లెక్స్‌లోని వర్తకులు, ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. జనరల్ మెడిసిన్, ప్రసూతి, స్త్రీల వైద్య విభాగం, కంటి వైద్య విభాగాల డాక్టర్లతో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 250 మందికి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో డాక్టర్లు బేరి ఆంజనేయులు, దివ్యభారతి, బాలు సుమన్, మార్కెట్ కమిటీ సభ్యులు ఆర్‌ఎస్ శ్రీనివాసరావు, వరదరాజులు, ఇలింద్ర శ్రీనివాసులు, సత్యనారాయణ, షేక్ ఖాసీం సైదా, నాయక్ గోపి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

- కమిషనర్ వెంకటేశ్వరరావు



హౌసింగ్ బోర్డులో కాలువ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ సురేష్

ఒంగోలు సబర్బన్: నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో శనివారం సుడిగాలి పర్యటన చేసిన కమిషనర్.. పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇంజినీరింగ్, పారిశుధ్య అధికారులతో కలిసి అనేక డివిజన్లలో పర్యటించి పర్యటించి అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక అగ్రహారం రైల్వే గేటు అవతల మంచినీటి పైపులైన్ లీకేజీకి రూ.19 లక్షలతో చేపట్టిన మరమ్మతులను కమిషనర్ ప్రారంభించారు. ఆ ప్రాంతంలో తరచూ పైపులైన్‌కు లీకులు పడుతున్నాయని కమిషనర్ దృష్టికి స్థానికులు తీసుకురావడంతో నిధులు కేటాయించి మరమ్మతులను లాంఛనంగా ప్రారంభించారు. కేశవరాజుకుంటలో రూ.86 లక్షలతో నిర్మాణంలో ఉన్న సైడ్ డ్రెయిన్ పనులను పరిశీలించారు. గోపాల్ నగర్‌లో రూ.27 లక్షలతో నిర్మాణంలో ఉన్న మినీ బైపాస్ రోడ్డు పనులను పరిశీలించారు. దక్షిణ బైపాస్‌లోని కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహం వద్ద ఎస్క్యాప్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. పనులు నాశిరకంగా చేస్తే ధ్వంసం చేసి మరీ నాణ్యతగా చేస్తేనే బిల్లులు తయారు చేయాలని ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. భాగ్యనగర్ ఏరియాలో రూ.1.20 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు ముగింపు దశకు చేరుకోవడంతో వాటిని కూడా కమిషనర్ పరిశీలించారు. అక్కడ రోడ్డు నిర్మాణంతో పాటు డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భాగ్యనగర్‌లోని పార్కు అభివృద్ధిని ఎస్క్యాప్ నిధులతో చేపట్టేందుకు అంచనాలు రూపొందించాలని ఎంఈ కే మాల్యాద్రిని ఆదేశించారు. 19వ డివిజన్‌లోని హౌసింగ్ బోర్డుకాలనీ, 31వ డివిజన్‌లోని మోడల్ టౌన్‌లో జరుగుతున్న కాలువల నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. రూ.15 లక్షలతో ఇరిగేషన్ కెనాల్‌పై నిర్మాణంలో ఉన్న కల్వర్టు పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ వెంట కార్పొరేటర్లు ఈదర సురేష్‌బాబు, ఎందేటి పద్మావతి రంగారావు, చల్లా తిరుమలరావు, డీఈఈలు రఘురాం, గణపతి, పద్మజ, ఏఈ బాల కోటయ్య, అంజిరెడ్డి, సచివాలయ ఎమినిటీస్ సెక్రటరీలు పాల్గొన్నారు.

నేడు ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ



పునఃప్రతిష్ఠకు సిద్ధంగా ఉన్న జీవ ధ్వజస్తంభం



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ధర్మకర్తల మండలి సభ్యులు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

ఒంగోలు టౌన్: నగరంలోని కేశవస్వామిపేటలో గంగా అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ఠను పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, రుద్రహోమం, మూలమంత్రహోమం, కుంబేశ్వర పూజ, తత్వన్యాసములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకస్వాములు ప్రసాద్‌శాస్త్రి, రామకృష్ణ నేతృత్వంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో చలువాది నాగేశ్వరరావు, చలువాది వెంకట శ్రీనివాసమూర్తి దంపతులు, వెంకట నాగరాజ దంపతులు, గ్రంధి వంశీకృష్ణ దంపతులు పాల్గొన్నారు.

పునఃప్రతిష్ఠకు ధ్వజ స్తంభం సిద్ధం...

జీవ ధ్వజ స్తంభం పునఃప్రతిష్ఠకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సుమారు పది వేల మంది భక్తులు పాల్గొనేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. వేలాది మంది భక్తులతో పాటు పురప్రముఖులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. రెండు రోజుల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. జీవ ధ్వజ స్తంభానికి శనివారం పంచామృత అభిషేకాలు, కాశీవిశ్వేశ్వరస్వామి సమేతంగా అన్నపూర్ణ అమ్మవారికి పంచామృత అభిషేకాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే స్వామివారికి ప్రీతిపాత్రమైన రుద్రహోమాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాథరావు, కార్యనిర్వాహక అధికారి డి.రజనీకుమారి, ధర్మకర్తల మండలి సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు, పుచ్చకాయల గోవర్ధనరెడ్డి, ఈమని మదన్‌మోహన్, నేమ్మాని హరిప్రియాదేవి, దార్ల వెంకటరమణమ్మ, జగన్నాథం దివ్య, వల్లెపు మురళి పాల్గొన్నారు.

రంగుల ఆర్ట్ గ్యాలరీలో మాతృ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

ఒంగోలు అర్బన్: నేడు మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మంగమూరు రోడ్డులోని రంగుల ఆర్ట్ గ్యాలరీలో సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులతో కలిసి శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి తల్లులకు తినిపించారు. అనంతరం విద్యార్థులకు గ్రీటింగ్‌లు బహుమానంగా అందజేశారు. కార్యక్రమంలో గ్యాలరీ నిర్వాహకులు రంగుల సంధ్య, వాసు పాల్గొన్నారు.

అక్రమ మట్టి రవాణా అడ్డగింత

కొమరోలు: మండలంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను శనివారం రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్నారు. మండలంలోని రెడ్డిచెర్ల గ్రామంలోని చెరువులో 8 ట్రాక్టర్ల ద్వారా జేసీబీ సహాయంతో అక్రమంగా మట్టి తవ్వకాలను చేపట్టారు. తహసీల్దార్ రమాదేవికి సమాచారం రావడంతో వెంటనే తహసీల్దార్ రమాదేవి బ్రాహ్మణపల్లె, రెడ్డిచెర్ల వీఆర్‌ఓలు ఓబులపతి, పాండులను పురమాయించి అక్రమ మట్టి తోలకాలను అడ్డుకోవాలని ఆదేశించగా వారు అక్కడకు చేరుకుని మట్టి తోలకం నిలిపివేశారు. తహసీల్దార్ రమాదేవి మాట్లాడుతూ అక్రమంగా మట్టి తోలకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న ఎస్సై రామిరెడ్డి

చీమకుర్తి: మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని చీమకుర్తి ఎస్సై జీ రామిరెడ్డి హెచ్చరించారు. శనివారం చీమకుర్తి తూర్పు బైపాస్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. చీమకుర్తి నుంచి రామాయపట్నం పోర్టుకు రాళ్లను తరలిస్తున్న భారీ వాహనాల డ్రైవింగ్ ప్రమాదకరంగా ఉండటం, తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో ఆయా వాహనాల డ్రైవర్లతో పాటు కార్లు, ఆటోలు, బైకులు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. వారిలో ఒక వ్యక్తి మద్యం సేవించి 30 పాయింట్లతో పట్టుబడటంతో కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై తెలిపారు. బీరు తాగినా కనీసం 40 పాయింట్లు నమోదవుతుందని హెచ్చరించారు. మద్యం సేవించిన దాన్ని బట్టి 30 నుంచి 300 పాయింట్ల వరకు నమోదవుతుందన్నారు. 30 పాయింట్లు దాటితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై స్పష్టం చేశారు.

నేడు హనుమాన్ జయంతి



ఆంజనేయస్వామి మూల విరాట్



కొనకనమిట్ల: శ్రీవారికి పూజలు చేస్తున్న అర్చకులు



కొనకనమిట్ల: వీరాంజనేయస్వామి ఆలయంలో భక్తుల పూజలు



వడలతో ఆంజనేయస్వామికి అలంకరణ

బేస్తవారిపేట: మండలంలోని పాపాయిపల్లె, బేస్తవారిపేటలోని వీరాంజనేయస్వామి, రాములవారి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సుప్రభాతసేవ, పంచామృత అభిషేకాలు, ఆకుపూజ, సహస్రనామ అర్చనలు, భజన కార్యక్రమాలు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. పాపాయిపల్లెలో రాత్రికి కులుకు భజన, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

వేడుకగా శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు

కొనకనమిట్ల: శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రం కొనకనమిట్ల సమీపంలో వెలసిన రామదూత క్షేత్రంలో 11వ సప్తాహ మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. రామదూత క్షేత్ర నిర్వాహకులు, వేదపండితులు అకలంకం వెంకట రామకృష్ణాచార్యులు ఆధ్వర్యంలో ముందుగా హోమాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. శనివారం ఉభయ దాతలుగా గొంట్లా కుటుంబాలకు చెందిన దంపతులు పాల్గొని స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. రామదూత క్షేత్రంలో నిత్యం రామనామ సంకీర్తనలతో భజనా కార్యక్రమలు నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు వెంకటరామకృష్ణాచార్యులు, యక్కంటి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

హనుమజ్జయంతికి ఏర్పాట్లు పూర్తి

కురిచేడు: హనుమజ్జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయాల్లో ఉత్సవాలు మూడు రోజులు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని ఆవులమంద, రామాంజనేయ కాలనీ, కురిచేడు, బోధనంపాడు, పొట్లపాడు, కాటంవారిపల్లె, పడమర గంగవరం, పెద్దవరం గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అన్న సంతర్పణలు చేస్తారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు చేస్తారు. కాటంవారిపల్లెలో మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఆదివారం స్వామివారికి అభిషేకాలు, కోలాట ప్రదర్శన, సోమవారం గమిడి దేవతలకు పూజలు, సీతాలమ్మకు పూజలు, గ్రామోత్సవం, మంగళవారం శాంతి హోమం, అన్నదానం, కోలాటం, విద్యుత్ ప్రభ ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ఆంజనేయుడికి వడమాల

మార్కాపురం: పట్టణంలోని నాగులపుట్ట వీరాంజనేయ స్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారిని వడలతో ప్రత్యేకంగా అలంకరించారు. హనుమాన్ జయంతి ఉత్సవాలను గత 4 రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృత అభిషేకాలు చేసిన అనంతరం ఉదయం వడలతో అలంకరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నూకల శ్రీనివాసరావు, గోపిశెట్టి కొండయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

శ్రీవారికి పూజలు

కొనకనమిట్ల: నమో వేంకటేశాయా నమోనమః అంటూ వెలుగొండ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారికి నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రసాదాచార్యులు శ్రీలక్ష్మీ అలివేలు మంగ వెలుగొండ వెంకటేశ్వరస్వామి వార్లను పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి, చైర్మన్ సాని కొమ్ము తిరుపతిరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. వాగుమడుగు పంచాయతీ రేగడపల్లి గ్రామం వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోవిందా.. గోవిందా అంటూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వెంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు, అభయాంజనేయ స్వామికి అర్చనలు, అభిషేకాలు విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు విజయకాంత్ శర్మ భూదేవి, శ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామి వార్లను పూలతో అలంకరించారు.

శ్రీనివాసరెడ్డికి బూచేపల్లి పరామర్శ



శ్రీనివాసరెడ్డిని పరామర్శిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ముండ్లమూరు: మండలంలోని ఈదర గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈదర సర్పంచ్ భర్త వంగల శ్రీనివాసరెడ్డిని దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి శనివారం పరామర్శించారు. శ్రీనివాసరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వైద్యశాలలో చికిత్స అనంతరం ఇంటికి చేరుకొని విశ్రాంతి తీసుకుంటున్నాడు. సమాచారం తెలుసుకున్న శివప్రసాదరెడ్డి ఈదర గ్రామానికి చేరుకొని శ్రీనివాసరెడ్డిని పరామర్శించారు. ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సూదిదేవర అంజయ్య, సర్పంచ్‌ల సంఘ మండల మాజీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బిజ్జం సుబ్బారెడ్డి, నాయకులు అబ్బుని అంజిరెడ్డి ఉన్నారు.

కన్నుల పండువగా శాంతి కల్యాణం

మార్కాపురం టౌన్: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి శాంతి కల్యాణం అర్చకులు శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి మూలవిరాట్‌కు అర్చకులు, అర్చక బృందం ఆధ్వర్యంలో అభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణం, అర్చన, అష్టోత్తర పూజలు నిర్వహించారు. అలాగే రాజ్యలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటలకు ఆలయ మధ్య రంగ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ప్రత్యేక పూల అలకరణలో ఉభయ దేవేరులతో చెన్నకేశవ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించారు. వేద మంత్రాల మధ్య చెన్నకేశవ స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ ఈవో జి. శ్రీనివాసరెడ్డి, చైర్మన్ పి. కేశవరావు, ధర్మకర్తలు, గౌరవాధ్యక్షులు రామడుగు కోటేశ్వరరావు, కోశాధికారి పెరుమాళ్ల కోటేశ్వరరావు, కార్యదర్శి రామడుగు వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
ఒంగోలు డివిజన్
9010224456 90103 57744
90102 02762 90102 02856
Office mail : sakshiongads@gmail.com

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : ఒంగోలు
డి.నెం.37-1-407/12, 1అంతస్తు, భాగ్యనగర్ 2వ లైన్, ఒంగోలు-523001.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టంగా" పరిగణించబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత: (1). M/s మహేంద్ర బ్రిక్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: శ్రీ దివి మహేంద్ర బాబు, తండ్రి: కృష్ణయ్య మరియు హామీదారు: శ్రీ చీదెళ్ల పూర్ణ వెంకట తిరుపతి రావు, తండ్రి: వెంకట సుబ్బారావు వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ. 44,71,899.42/- (అక్షరాల నలభై నాలుగు లక్షల డెబ్బై ఒక్క వేల ఎనిమిది వందల తొంభై తొమ్మిది రూపాయలు మరియు నలభై రెండు పైసలు) మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది 04.01.2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత(లు) సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని 10.05.2023 తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీతలు మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

యావన్మంది ప్రజానీకమును మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)ను హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి రూ. 44,71,899.42/- (అక్షరాల నలభై నాలుగు లక్షల డెబ్బై ఒక్క వేల ఎనిమిది వందల తొంభై తొమ్మిది రూపాయలు మరియు నలభై రెండు పైసలు) + వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

(i) ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు రెవిన్యూ మండలం, అనంతసాగరం గ్రామ పంచాయితీ, అనంతసాగరం గ్రామం పరిధి, సర్వే నెం.123/1 నందు ఎ. 0.66 సెంట్లు ఖాళీ స్థలం అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా యావత్తు. హద్దులు: తూర్పు: పంజాయలపాటి శింగయ్య భూమి, దక్షిణం: దివి అరుణ భూమి, పడమర: దుంపల కొండయ్య భూమి, ఉత్తరం: చెన్నారెడ్డి లక్ష్మీ నారాయణ భూమి.

(ii) ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, కందుకూరు పరిధి, సర్వేనెం.167/1, ప్లాట్ నెం. 46 నందు 200 చ॥గ॥ లేదా 168 చ॥మీ॥ ఖాళీ స్థలం అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా యావత్తు. హద్దులు: తూర్పు: దివి మల్లికార్జున ప్లాట్ నెం. 21 లో స్థలం - 30 అ॥, దక్షిణం: కె. ఆంజనేయులు మిగతా స్థలం - 60 అ॥, పడమర: బజారు - 30 అ॥, ఉత్తరం: బజారు - 60 అ॥.

తేది: 10.05.2023
ప్రదేశం: సింగరాయకొండ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : ఒంగోలు
డి.నెం.37-1-407/12, 1అంతస్తు, భాగ్యనగర్ 2వ లైన్, ఒంగోలు-523001.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టంగా" పరిగణించబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత: M/s సాయి కృష్ణ బ్రిక్స్, ప్రొప్రయిటర్: శ్రీ దివి మల్లికార్జున, శ్రీమతి దివి అరుణ, భర్త: దివి మహేంద్రబాబు మరియు శ్రీ వల్లెపల్లి హరికృష్ణ, తండ్రి: వెంకట సుబ్బయ్య వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము రూ. 44,78,688.57/- (అక్షరాల నలభై నాలుగు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మరియు యాభై ఏడు పైసలు) మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది 04.01.2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత(లు) సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని 10.05.2023 తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీతలు మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

యావన్మంది ప్రజానీకమును మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)ను హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి రూ. 44,78,688.57/- (అక్షరాల నలభై నాలుగు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మరియు యాభై ఏడు పైసలు) + వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

(i) ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు రెవిన్యూ మండలం, అనంతసాగరం గ్రామ పంచాయితీ, అనంతసాగరం గ్రామం పరిధి, సర్వేనెం.123/1 నందు శ్రీమతి దివి అరుణ, భర్త: దివి మహేంద్రబాబు పేరుపగల ఎ. 0.66 సెంట్లు విస్తీర్ణం భూమి అన్ని ఈజిమెంటరీ హక్కులతో. హద్దులు: తూర్పు: పంజాయలపాటి శింగయ్య భూమి, దక్షిణం: గర్తం పేరు భూమి, పడమర: నపులూరి వెంకట సుబ్బయ్య భూమి, ఉత్తరం: దివి మహేంద్ర బాబు భూమి.

(ii) ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, కందుకూరు పరిధి, సర్వేనెం.167/1, ప్లాట్ నెం. 21 నందు శ్రీ దివి మల్లికార్జున, తండ్రి: కృష్ణయ్య పేరుపగల 200 చ॥గ॥ లేదా 168 చ॥మీ॥ విస్తీర్ణం భూమి అన్ని ఈజిమెంటరీ హక్కులతో. హద్దులు: తూర్పు: బజారు - 30 అ॥, దక్షిణం: కె. ఆంజనేయులు మిగతా స్థలం - 60 అ॥, పడమర: ప్లాట్ నెం. 46లో దివి మహేంద్రబాబు స్థలం - 30 అ॥, ఉత్తరం: బజారు - 60 అ॥.

తేది: 10.05.2023
ప్రదేశం: సింగరాయకొండ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్